# గోర్గల్ లో కుస్తీ పోటీలు





నిజాంసాగర్, మార్చి 03 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామ శివారులో గల బేడీల మైసమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం బోనాల ఉత్సవాలు నిర్వహించగా అమ్మవారి ఆలయం వద్ద కుస్తీ పోటీలు నిర్వహించారు. పది రూపాయలతో ప్రారంభమైన కుస్తీ పోటీలు వెయ్యి రూపాయల వరకు కొనసాగాయి. చిట్టా చివరి కుస్తీ గెలుపొందిన వారికి రూ"2 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ పట్లోళ్ల దుర్గారెడ్డి,మహేందర్ రెడ్డి, అజ్జం దుర్గయ్య,రామా గౌడ్,గోలి లక్ష్మణ్,సాయిలు, కమ్మరి కథ అంజయ్య, శ్రీకాంత్ రెడ్డి, కుమ్మరి రాములు, తోపాటు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఎగ్జిబిషన్లో సత్తా చాటిన మోడల్ స్కూల్ విద్యార్థులు






నిజాంసాగర్, మార్చి 03 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ లోని జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ లో నిజాంసాగర్ మోడల్ స్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటారు. సైన్స్ ఎగ్జిబిషన్ లో మొత్తం తొమ్మిది జిల్లాలకు చెందిన విద్యార్థులు తాము రూపొందించిన వాటిని ప్రయోగాలను ప్రదర్శించగా కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేట మోడల్ స్కూల్విద్యార్థులు "రైల్వే ఆక్సిడెంట్ నిర్మూలన ఇన్నోవేషన్ చాలెంజస్ ఇండిపెండెట్లో అద్భుతమైన సృజనాత్మక తను కనబరిచినందుడు స్టేట్ లెవల్ రోబోటిక్ ఇన్ ఆకాడమిక్స్ ప్రోగ్రాం వారు ఆదర్శ పాఠశాలకు ట్రోఫీ ని అందజేశారు. ఇంట్లో ఈ సందర్భంగా ఈ విద్యార్థులకు గైడ్ టీచర్ గా వ్యవహరించిన చందన మేడం పాఠశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

# నాగూర్ల వెంకన్న ను శాలువతో సత్కరించిన ఏకు శంకర్ మాదిగ



హనుమకొండ, మార్చి 03(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ, వరంగల్ జిల్లాఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగూర్ల వెంకన్న కు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన ఏకుశంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఇదే రోజు వెంకన్న పుట్టినరోజు అయిన సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 40 సంవత్సరాలుగా పెస్టిసైడ్స్ రంగంలో కీలక పాత్ర పోషిస్తూ రైతులకు డీలర్లకు ఫర్టిలైజర్ యాజమాన్యాలకు ఉత్తమమైన సేవలందిస్తూ నేటికీ రైతు సేవలందిస్తున్నటువంటి నాగుర్ల వెంకన్న కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏకుశంకర మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శాలువాతో సత్కరించారు.

# ఉపాధి హామీ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**– మండలాల్లో ఉపాధి హామీ పనులు, పురోగతిపై అధికారులతో సమీక్ష**



హనుమకొండ, మార్చి 03(వుదయం జిల్లా ప్రతినిధి) : ఉపాధి హామీ పనులకు సంబంధించి మండలాలకు నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, వాటి పురోగతి, నిర్దేశిత లక్ష్యం పూర్తి చేయడంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ మార్చి నాటికల్లా మంజూరైన పనులు, ఇప్పటి వరకూ చేపట్టిన పనులు, పనులకు సంబంధించిన ప్రణాళిక, ఇతర అభివృద్ధి పనులపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని మండలాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించిన పనుల శాతాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల పురోగతిని ఎస్ఈ శంకరయ్య కలెక్టర్ కు నివేదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉపాధి హామీ పనులను నిర్దేశిత లక్ష్యాన్ని చేరే విధంగా గడువులోగా పూర్తిచేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో కూలీల భాగస్వామ్యం పెంచాలని, అదే విధంగా నిర్దేశిత లక్ష్యం సాధించి ఉపాధి హామీ పథకానికి సంబంధించి మెటీరియల్ ను సద్వినియోగం చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా పురోగతిలో ఉన్న ఉపాధి పనులు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేసే విధంగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలన్నారు. ఉపాధి పనులకు సంబంధించిన పనులు, బిల్లుల చెల్లింపుల వివరాల రోజువారీ నివేదికను ఎంపీడీవోలు సమర్పించాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, సిసి రోడ్లు, అంగన్వాడి భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశిత గడువు తక్కువగా ఉన్నందున ప్రతిరోజు పనులలో పురోగతి ఉండాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డీఆర్డీవో శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

## – రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు



హనుమకొండ, మార్చి 03(వుదయం జిల్లా ప్రతినిధి) :రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించేందుకు ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని అన్నారు. సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోనిలో ఆ జిల్లా కమిటీ చేపట్టిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు టి.వి.రాజు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలోఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బొక్క దయాసాగర్ వల్లాల జగన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం మరింత బలోపేతం కావాలని సూచించారు. జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాపితంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, జర్నలిస్టులంతా సభ్యులుగా చేరాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ను మరింత బలోపేతం చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ,జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన ద్రోహం దేశంలో మరే ప్రభుత్వం చేయలేదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, రాబోయే రోజుల్లో సమస్యలపై ఫెడరేషన్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు కొలుపుల వివేకానంద, , జిల్లా కార్యదర్శిపి,గోపాల్, రాష్ట్ర నాయకులు ఐలయ్య, దామెర రాజేందర్, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్ షెల్టర్ లు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేత



లక్షెట్టిపేట, మార్చి 3 (వుదయం ప్రతినిధి): పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా, కరీంనగర్ చౌరస్థాల్లో బస్ షెల్టర్ లు ఏర్పాటు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు మున్సిపల్ అధికారులను కోరారు. సోమవారం పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ రాజశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పట్టణంలో ఎండలు పెరిగిపోయాయని, గత సంవత్సరం తమ విజ్ఞప్తి మేరకు తాత్కాలిక షెడ్డు వేశారన్నారు. కానీ ఈ సంవత్సరం ఇంకా షెడ్లు వేయలేదన్నారు. వివిధ పనుల రీత్యా చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు నిత్యం ప్రయాణిస్తరన్నారు. కాబట్టి వెంటనే ఆయా కూడళ్ళలో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు చిప్పకుర్తి నారాయణ, మాలెం చిన్నన్న, సీనియర్ నాయకులు గోల్కొండ సత్తయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, పెండెం సత్తయ్య, వేముల ప్రేంసాగర్, చామనపల్లి కిషన్, తిమోతి, పట్టణ ఉపాధ్యక్షుడు కండె మొగిలి, దేవి మోహన్, నీరటి మొగిలి, కంకునాల చిన్నయ్య, పెండెం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా లో ప్రజావాణి కార్యక్రమం.

**ప్రజల నుండి వినతులు స్వీకరించిన అదనపు కమిషనర్.**



వరంగల్ వెస్ట్ మార్చ్ 03 (వుదయం విలేఖరి ) ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.ఇంజనీరింగ్.13,హెల్త్ %డ% సానిటేషన్.06,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ).08,టౌన్ ప్లానింగ్.31,మంచినీటి సరఫరా..04,హార్టికల్చర్..01 మొత్తం 63 ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర బయలజిస్ట్ మాధవ రెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పంపిణీ ప్రక్రియ వెంటనే చేపట్టాలి

**– టీజేయు జిల్లా అధ్యక్షులు ఎం డి. షానూర్ బాబా**



యాదాద్రి భువనగిరి / గుండాల ఫిబ్రవరి వుదయం ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు పేరుకు మాత్రమే ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి పంపిణీకి నోచుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పంపిణి కి శ్రీకారం చుట్టాలన్నారు. ఇందిరమ్మ గృహ పథకం కింద జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గుండాల మండల అధ్యక్షులు సూరారపు నరేష్, ప్రధాన కార్యదర్శి సుదగాని హరికృష్ణగౌడ్, మండల కార్యవర్గ సభ్యులు పగడాల అంబదాస్ నేత తదితరులు పాల్గొన్నారు.

# సాయి చైతన్య పాఠశాలలో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు



యాదాద్రి భువనగిరి /మార్చ్ 03 వుదయం పతినిధి :– మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సాయి చైతన్య పాఠశాలలో సోమవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు గా, రాజకీయ నాయకులు గా అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్యమంత్రి గా జి.సింధూజ, విద్యాశాఖ మంత్రిగా బి.రామ్ తేజ్, కలెక్టర్ గా ఏ.సాయి శ్రీ, కరస్పాండెంట్ గా ఎస్.దివ్య, ప్రిన్సిపాల్ గా జి.సుదీప్తి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బి. రవీందర్ రెడ్డి, కరస్పాండెంట్ బి. కవిత, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, వసీమ, సంపూర్ణ, సైదులు, అహ్మద్ పాషా, నవీన్, సాగరిక, లక్ష్మీ, శారద, లావణ్య, నీల, సంతోష, పూజ, స్వాతి,అనిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు - కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి / కలెక్టరేట్ : ఫిబ్రవరి వుదయం ప్రతినిధి : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, తో కలసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోన%శీ% నిరంతరం పోరాడుతూ శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాంట్ నిర్మాణం కొరకు 50,000 వేల ఆర్థిక సాయం



యాదాద్రి భువనగిరి / మార్చ్ 03 వు దయం పతినిధి :–మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి కొండాపురంలో వాటర్ ప్లాంట్ నిర్మాణం కొరకు 50,000 వేల ఆర్థిక సాయం అందించిన ప్రముఖ వ్యాపారవేత్త ఆగమాటి రామ్ రెడ్డి ఇటీవల మున్సిపాలిటీ పరిధి కొండాపురం 9 th వార్డ్ ఏరియాలో మంచినీటి సమస్య ఉందని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించి ఈరోజు 50,000/– రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు పైళ్ల నర్సిరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త బిట్ల బాబు, టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, నీల వెంకటేష్, బీసు శ్రీనివాస్, బీసు రవి,మన్నే వెంకటేష్(శాంతి ) బీసు ప్రశాంత్,మన్నే సత్యనారాయణ, బండారు నవీన్ తదితరులు పాల్గొన్నారు...

# పులు శుభకార్యాలలో పాల్గొన్న వైఎస్ఆర్



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : ఫిబ్రవరి వుదయం ప్రతినిధి : మండలం లోని వట్టూరు వి ఏం ఆర్ గార్డెన్స్ లో చందేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదగాని ఆంజనేయులు గౌడ్ మనమని 21 వ రోజు వేడుక కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి. ఆత్మకూర్ మండలం ఏం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు సామ భూపాల్ రెడ్డి కుమారుని నూతన వస్త్రాలంకారన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తో కలిసి పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- విద్య నేర్పిన గురువులను సన్మానించిన విద్యార్థులు
- పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయ పలకరింపులు



యాదాద్రి భువనగిరి / ఫిబ్రవరి వుదయం ప్రతినిధి : చౌటుప్పల్, తంగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2005-2006 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్య నేర్పిన గురువులు మల్లీశ్వరి, ఆంజనేయులు, బిక్కు, పార్థసారథి, శివజ్యోతి, వెంకట ముత్యాలు, ప్రభాకర్, విజయ లను విద్యార్థులందరూ ఘనంగా సత్కరించారు. అప్పటి విద్యాబుద్ధులు నేర్పిన నర్మద అనే ఉపాధ్యాయురాలు అకాల మరణం చెందడంతో విద్యార్థులు వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కొద్ది సమయం మౌనం పాటించారు. అనంతరం ఒకరికొకరు సంబరంలో ఆత్మీయంగా పలకరించుకుని, వారి బాగోగులు, స్థితిగతులు, గురువులలో కలిసి ఎవరెవరు ఎక్కడెక్కడ స్థిరపడ్డారో అన్ని విషయాలు చర్చించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు లింగంపల్లి కవిత, రేవెల్లి అనురాధ, కోమిరెల్లి కవిత, కొనిరెడ్డి విజయ, సుర్వి శ్రీనివాస్, వెంకట కృష్ణ, వెంకన్న, తానీషా, సైదులు, రమేష్, రాజు, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రచార కమిటీ సభ్యులుగా మల్లేష్ యాదవ్ నియామకం చెల్లదు



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : ఫిబ్రవరి వుదయం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ వ్యక్తి గత సహాయకుడి సహాయంతో మధుయాష్కి గౌడ్ లేటర్ ప్యాడ్ ప్రింట్ తీసుకొని తెలంగాణా రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులుగా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన సిరబోయిన మల్లేష్ యాదవ్ మధుయాష్కి నియమించినట్లు తప్పుడు ప్రచారం చేయడాన్ని తప్పుపడుతూ ఈ ఎంపిక చెల్లదని ఉత్తర్వులు జారీ చేశారని మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ తెలిపారు. ఆయన శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాలను, పార్టీ క్రమశిక్షణ చర్యలను అతిక్రమించి ఎవరు ప్రవర్తించిన తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంత మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు, మహిళా మండల పార్టీ అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, బొట్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన వైఎస్ఆర్



యాదాద్రి భువనగిరి / మోటకొండూరు : ఫిబ్రవరి వుదయం ప్రతినిధి : మండలం లోని చాకంపల్లి లో వేల్పుల వెంకటేష్ శనివారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధి కొండాపురంలో చింత చెట్టు పై నుంచి పడి మరణించాడు. ఆదివారం చాకంపల్లి లో వేల్పుల వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి 5000/- ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మరియు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారాని కోసమే ప్రజావాణి



వెల్దండ మార్చ్ 3 (వు దయం ప్రతినిధి) సమస్యల పరిష్కారాన్ని కోసవే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని మండల డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మాట్లాడారు ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు విధిగా పాల్గొనాలని తెలిపారు గత రెండు రోజుల క్రితమే బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్ కలెక్టర్ నుండి లాగిన్ తీసుకోకపోవడంతోనే రిజిస్ట్రేషన్ ల ప్రక్రియ నిలిచిపోయిందని త్వరలో కలెక్టర్ వచ్చిన వెంటనే సమస్య పరిష్కారం అవుతుందని రైతులు గమనించాలని తెలిపారు

# గుండాల దేవాలయంలో భక్తిశ్రద్ధలతో హెూమం



వెల్దండ మార్చి 3 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని గుండాల గ్రామంలో శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ కోనేరులో గత మూడు రోజుల క్రితం జరిగిన జరిగిన చిన్న అపశృతి కారణంగా దేవాలయ సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం దేవాలయానికి శ్రీశ్రీశ్రీశతాధిక ప్రతిష్టాచార్య శైవాగమ విశారద బ్రహ్మశ్రీ పుల్లేటికుర్తి గణపతి శర్మగారు విచ్చేసి ప్రత్యేక పూజలు హెూమం నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు ఈవో, ఆలయ అర్చకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ముధోల్ మండలంలో పట్టపగలే చోరీ





ముధోల్, మార్చ్ 3, (వుదయం ప్రతినిధి): ముధోల్ మండల కేంద్రంలోని వడ్తాల్ గ్రామంలో పట్టపగలే దొంగలు బీభత్సం సృష్టించారు. ముధోల్ ఎస్.ఐ సంజీవ్ కుమార్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వడతాల్ గ్రామంలో గత కొన్ని రోజుల కిందట అమ్మాయి పెళ్లి ఉందని టిజిబి బ్యాంక్ లో డిపాసిట్ ఉన్న నగలను తీసుకువచ్చి బీరువాలో పెళ్లి అనంతరం దాచి ఉంచారని తెలిపారు.

4 తులాల బంగారం, 10 తులాల వెండి నగలతో కాస్త నగదు ఉన్నట్లు తెలిపారు. దుడ్డు బోజవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ సంజీవ్ తెలిపారు

# పై అధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా విధులకు ఎగనామం

- రెండు రోజులు తర్వాత విధుల నుండి శాశ్వత తొలంగిపు
- రెసిడెన్షియల్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ గంగాపురం రమేష్



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : ఫిబ్రవరి వుదయం ప్రతినిధి : మండలం లోని చందేపల్లి గ్రామంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో వంట మనిషిగా విధులు నిర్వహిస్తున్న ఏం. చెన్నమ్మ తేది 22-06-2024 రోజు నుండి, పాఠశాలలో డే వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న పండుగ వెంకయ్య తేదీ 05-12-2024 రోజు నుండి మరియు నైట్ నైట్ వాచ్మెన్ గా విధులు నిర్వహిస్తున్న బర్రె పరుశురాములు తేదీ 25-12-2024 రోజు నుండి ముగ్గురు సిబ్బంది ఎటువంటి సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలపకుండా పాఠశాల విధులకు హాజరు కావడంలేదని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ గంగాపురం రమేష్ తెలిపారు. విధుల హాజరుకాని ప్రతి ఒక్కరికి మూడు సార్లు మెమోలు ఇష్యూ చేయడం జరిగింది. ముగ్గురు సిబ్బంది ఎటువంటి సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించలేదు.

కాబట్టి రెండు రోజుల్లో పాఠశాలకు ఎటువంటి సమాచారాన్ని అందించినట్లయితే పాఠశాల నియమ నిబంధనలు అనుసరించి విధులనుండి శాశ్వతముగా తొలగించబడుతుందని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతున్నట్లు అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గంగాపురం రమేష్ తెలిపారు.

# రెంటాల కేశవరెడ్డికి డాక్టర్ ప్రధానం...



రాయపర్తి మార్చి 3(వుదయం ప్రతినిధి) :కేంబ్రిడ్జి యూనివర్సిటీ వారు డాక్టరేట్ బిరుదును ఢిల్లీలో జరిగిన కన్వెన్షన్ హాల్ లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాగన్న గూడెం గ్రామానికి చెందిన రెంటల కేశవరెడ్డి కి డాక్టరేట్ ను శనివారం ప్రధానం అందజేశారు. కేం బ్రిడ్జి యూనివర్సిటీ ఎంఏ సోషలిజం పి జి డి సి ఏ పీజీ డిప్లమా ఇన్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం చేసినా రెంటాల కేశవరెడ్డి ఉద్యోగ సంఘాలలో పని చేసినారు.గెజిటెడ్ ఆఫీసర్ సంఘానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలో కీలక పాత్ర పోషించారు .ప్రస్తుతంసామాజికకార్యక్రమంలోచురుగ్గాపాల్గొంటున్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మందికి చేయూతనిస్తూ పూట గడవని నిరుపేదలకు వలస కార్మికులకు ఎంతోమందికి నిత్యవసర సరుకులు అందిస్తూ హెల్త్ క్యాంపులు పెట్టిస్తూ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంటర్నేషనల్ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్బు ఇంటర్నేషనల్ కరోనా వారియర్ బిరుదు ఇచ్చారు

.రాయపర్తి మండలంలో ప్రజలు రాగన్న గూడెం గ్రామస్తులు కొనియాడారు ప్రస్తుతం శ్రీ నగరి అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా వరల్డ్ నైజ్ కంజు మరు రైట్స్ అండ్ ప్రొటెక్షన్ తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ గాకొనసాగుతున్నారు .పలువురు మండల నాయకులు అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ ఆర్య వైశ్యుల ను తిక మక పెడుతున్న అమరవాది వర్గం

గందర గోళం సృష్టిస్తున్న అర్హతలేని ఆర్య వైశ్య ఎన్నికలకమిటీ కల్వకుర్తి మార్చి 3 (వు దయం ప్రతినిధి) ఆర్య వైశ్యుల కు న్యాయం పరం గా ఎన్నికలు జరగాలని ఆర్య వైశ్య పెద్దలు నాయకులు కోరిన వెంటనే

రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి గారు స్వయంగా ప్రత్యేక ఎన్నికల అధికారులను నియమించిన విషయం మనకు తెలిసిందే కానీ రాష్ట్రంలోని ఆర్య వైశ్యుల ను బ్రయ బ్రాంతులు చేస్తూ ఎన్నికల ప్రక్రియను తప్పుదోవ పట్టిస్తూ తమకు ఇష్టం వచ్చినట్టు పేర్లు డిక్లేర్ చేసుకుంటున్నారు అసలు అర్హతలేని ఎన్నికల అధికారులు మహ సభ లో పదవిలో వుంది కూడా ఎన్నికల అధికారి లా వ్యవహరిస్తున్నారు ఇది ఛాల ఘోరమైన తప్పు ఇది ఆర్య వైశ్యుల మహ సభ ఎన్నికలు కాదు మాయ సభ ఎన్నికల వున్నవి అమ్మా వాసవి మాత ఆర్య వైశ్యుల కు జరుగుతున్న ఈ 12 ఏళ్ల నిరంకుశ పాలన ఇకనైనా అంతం అయ్యేలా చూడమ్మా అని రాష్ట్ర ఆర్యవైశ్యులు వేడుకుంటున్నారు

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ కు అర్హత సాధించిన పోగుల అక్షయ.



నర్సంపేట వుదయం ప్రతినిధి మార్చి 3.నర్సంపేట మండలంలోని మహేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ కి మహేశ్వరం గ్రామ విద్యార్థిని పోగుల అక్షయ అర్హత సాధించారు. ఎనిమిదో తరగతికి చెందిన పోగుల అక్షయ స్కాలర్ షిప్ కోసం నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం స్వరూప తెలిపారు. దీని ద్వారా విద్యార్థికి ఆర్థికంగా లబ్ది జరగనుంది. తొమ్మిదో తరగతి నుండి ఇంటర్ పూర్తి అయ్యే వరకు ప్రతీ ఏటా రూ. 12వేలు నగదును ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోగుల అక్షయని హెచ్ఎం స్వరూప, ఉపాధ్యాయ బృందం అభినందించారు. మిగతా విద్యార్థులు అక్షయని స్ఫూర్తిగా తీసుకుని స్కాలర్ షిప్ లు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అర్జున్ సాగర్, వేణు బాబు, శ్రీలత, రాజేశ్వరి, రమేష్, రేఖ, శ్రీలత, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం.

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ.




కోదాడ టౌన్ మార్చి 3(వుదయం)గ్రామసభల్లో కౌలు రైతులను గుర్తించి భూమి ఉన్న రైతులతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో కౌలు రైతు సంఘం నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ తో కలిసి రైతు సంఘం జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించకపోవడం వల్ల ప్రభుత్వం అందించిన బోనస్ డబ్బులు కౌలు రైతులకు దక్కలేదని అన్నారు. కౌలు రైతులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని వారి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమిస్తామన్నారు.

రైతు భరోసా, రుణమాఫీ, పంటల భీమా వంటి సంక్షేమ పథకాలకు కౌలు రైతులను గుర్తించి వారికి అందజేయాలన్నారు. మార్చి 10న దేశవ్యాప్తంగా జరిగే ధర్నా కార్యక్రమానికి కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొల్లు ప్రసాద్, జక్కుల రామారావు, బానోతు నెహ్రూ, బండమీది వెంకన్న, బెజవాడ వెంకటేశ్వర్లు, దొడ్డ వెంకటయ్య, కంబాల శ్రీనివాస్, పాపిరెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కంఠమేహేశ్వర స్వామి పండుగ ఉత్సవాలలో మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి మార్చి 3 (వుదయం ప్రతినిధి): మండలం మైలారం గ్రామంలో స్థానిక గౌడ సంఘము ఆధ్వర్యంలోశ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహెూత్సవ ఉత్సవాలలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు రంగు కుమార్ గౌడ్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లేతకుల రంగారెడ్డి, వెంకటయ్య, కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, గౌడ సంఘ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో మట్టి అక్రమ రవాణా నిర్లక్ష్యంపై ప్రజల ఆందోళన




పెద్దపల్లి, మార్చి 03 (వుదయం):పెద్దపల్లి జిల్లాలో మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గ్రామ రాఘవపూర్, గౌరెడ్డిపేట, తుర్కల మద్దికుంట, బసంత్ నగర్, సుల్తానాబాద్ ప్రాంతాల్లో మట్టిదందా వాణిజ్యమై, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే స్థాయికి చేరుకుంది.రాత్రివేళల్లో లారీల ద్వారా భారీగా మట్టిని తరలించడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగి ప్రజలకు ఇబ్బందికరంగా మారాయి. ఈ అక్రమ రవాణాను ప్రశ్నించిన కొందరు గ్రామస్తులపై దాడులు జరిగిన ఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి.ఈ సమస్యకు అధికారుల నిర్లక్ష్యమే కారణమా? లేదా పాలకవర్గాల హస్తం ఉందా? అనే చర్చ జరుగుతోంది. మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖలు కలసి చర్యలు తీసుకొని, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న మట్టి తవ్వకాలను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని, అక్రమ మట్టిదందాకు పాల్పడుతున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు, స్థానికులు కోరుతున్నారు.

# సిసి రోడ్లు ప్రారంభించిన తూముకుంట నర్సారెడ్డి



కుకునూర్ పల్లి మార్చి 03/వుదయం:ఈరోజు లకుడారం మాత్ పల్లి మీదిని పూర్ (హనుమాన్ నగర్) లో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు 15 లక్షల సి సి రోడ్స్ కు మాజీ ఎంఎల్ఎ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నరసన్న చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది అలాగే నరసన్న మాట్లాడుతూ ఇంకా సిసి రోడ్లు వెయ్యని వార్డులకు త్వరలో ఎస్ సి కోట ద్వారా నిధులు మంజూరు చేసి ఎస్సీ వార్డులకు సిసి రోడ్లతో గ్రామాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చేస్తామని మాట్లాడండి నరసన్న వెంట మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమ్ రెడ్డి కుకునూరు పల్లి పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య మాజీ సర్పంచ్ కొనాయిపల్లి మిట్టపల్లి ఋషి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేడ్డేమైనా రవీందర్ మల్లేష్ మాజీ సర్పంచ్ మాతపల్లి రాజలింగం రమేష్ రెడ్డి మాజీ డైరెక్టర్ కృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసి ఇండ్ల కనకయ్య రాయవరం రాగం వెంకట్ బొబ్బాయిపల్లి మహేందర్ రెడ్డిమాతపల్లి కిష్టారెడ్డి కుకునూరు పల్లి ప్రెసిడెంట్ కరుణాకర్

## జాతర లో తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పచెప్పిన పోలీసులు




మధిర మార్చి 3 (వుదయం ప్రతినిధి)మధిరలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. చివరి రోజు కావడంతో భక్తజనం పోటెత్తారు ఈ నేపథ్యంలో ఓ బాలుడు రాత్రి తప్పిపోయి తల్లిదండ్రుల కోసం ఏడుస్తున్నాడు అది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.తప్పిపోయిన బాలుడు ఇచ్చిన సమాచారంతో కానిస్టేబుల్ కొండ, కానిస్టేబుల్ మల్లికార్జున్ లు ఆ బాలుడి తల్లిదండ్రులను వెతికి బాలుడిని అప్పచెప్పారు. దీంతో పోలీసుకి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# స్త్రీ పురుష సమానత్వం కై మహిళలు పోరాడాలి.

**-పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకే పద్మ.**




బయ్యారం(వుదయం ప్రతినిధి) మార్చి 3 మహబూబాబాద్ జిల్లా బయ్యారం:.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బయ్యారం, గంధంపల్లి గ్రామాలలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఊకేపద్మక్క, రాష్ట్ర నాయకులు తుడుం అనురాధలు మాట్లాడుతూ స్త్రీ పురుష సమానత్వం కోసం , వెట్టి చాకిరి, అణచివేతకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని వారన్నారు. దేశంలో బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేదని ఇతర భారత దేశంలో అనేక రాష్ట్రాలలో మహిళలపై అత్యాచారాలు ,హత్యలు జరుగుతున్న మహిళలకు న్యాయం జరిగే పరిస్థితి లేదని వారు తీవ్రంగా విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో మహిళలను ఇంటి పని మనుషుల్లాగా ఇంటికి పరిమితం ఏవిధంగా చిన్నచూపు చూడడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. గుజరాత్ రాష్ట్రంలో బిల్కిస్ బాను హత్య చేసి ఆమె కుటుంబంలో 14 మందిని అధికారుణంగా చంపేసిన 11 మంది ని క్షమాభిక్ష పేరుతో విడుదల చేయడం బిజెపి పాలనలో మహిళా చట్టాలను తుంగలో తొక్కేస్తున్నారని వారి విమర్శించారు. కులం మతం పేరుతో హిందూ మతోన్మాదం సృష్టిస్తూ దేశంలో ప్రజలను రెండు వర్గాలుగా విభజించి పాలించడమే కాకుండా ప్రశ్నించిన వారిని గొంతు నొక్కి అనేక నిర్బంధ కేసులు పెట్టడమే కాకుండా హత్య చేస్తున్నారని అన్నారు. కగార్ పేరుతో చత్తీస్గడ్ లో ఆదివాసి గిరిజన మహిళలపై అతి దారుణం గా హత్య చేస్తున్నారని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు మహిళలు చైతన్యవంతమై ఉద్యమించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ , రేణుక రత్నం వెంకటమ్మ, జగతి, జీవిత, ప్రవళిక ,సలేంద్ర, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులకు మూడు రోజుల జైలు వెయ్యి రూపాయల జరిమానా.

**నర్సంపేట సి ఐ డి రమణమూర్తి.**



నర్సంపేట వుదయం ప్రతినిధి మార్చి 3. నర్సంపేట పట్టణంలో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులకు 3 రోజుల జైలు శిక్షతో పాటు 1000 రూపాయల జరిమాన నర్సంపేట జడ్జి విధించినట్టు సిఐ రమణమూర్తి తెలియజేశారు. నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ. 26-02-2025 రోజున మరియు 01.03.2025 రోజున నర్సంపేట పట్టణంలో వాహనాల తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా కల్లేపు అరవింద్, కోణాపురం, చెన్నారావుపేట్ మండలం, వలబోతుల నాగరాజు నర్సంపేట లు మద్యం సేవించి వారి యొక్క వాహనాలు నడుపుతూ పట్టుబడినట్టు సీఐ రమణమూర్తి తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులను న్యాయస్థానం ముందు హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కొత్త లక్మినారాయణ పై వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్షతో పాటువేయ్యి రూపాయల జరిమన విధించగా ఇద్దర్నీ జైలు కు తరలించినట్టు నర్సంపేట ఇన్స్పెక్టర్ రమణమూర్తి తెలిపినారు. వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడిపితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మధిర లో శరవేగంగా రైల్వే మూడో లైన్ పనులు



మధిర మార్చి 3 (వుదయం ప్రతినిధి) మధిరలో భారీ క్రేన్ల సహాయంతో రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద భారీ బ్లాక్ లను అమర్చుతున్న రైల్వే అధికారులు.

మధిర పట్టణంలో రైల్వే మూడో లైన్ నిర్మాణ పనులలో భాగంగా లడక బజారులోని అండర్ బ్రిడ్జి వద్ద భారీ క్రేన్ల సహాయంతో బ్లాక్ లను సోమవారం అమరుస్తున్నారు. రైల్వే అధికారులు దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు

# తునికాకు సేకరణ ప్రభుత్వమే చేపట్టాలి.

**-ఏఐకేఎంఎస్ డిమాండ్.**







బయ్యారం(వుదయం ప్రతినిధి)మార్చి 3.మండలంలో 2025 సంవత్సరం తునికాకు టెండర్ల ప్రక్రియ నేటికీ పూర్తి చేయనందున ఆదివాసి ప్రాంత ప్రజలకు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని యూనిట్లలో టెండర్లను పూర్తి చేసి సకాలంలో తునికాకు ప్రూనింగ్ పనులను చేపట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల తునికాకు సేకరణను ప్రభుత్వమే చేపట్టవలసినదిగా అఖిల భారత రైతు కూలి సంఘం బయ్యారం మండల కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.సోమవారం బయ్యారంలో ఫారెస్ట్ రేంజర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి వారి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్ఓ ఉమారాణి కి అందించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం తునికాకు సేకరణ విషయంలో సవతి తల్లి ప్రేమను చూపిస్తూ ఆదివాసి ప్రాంత ప్రజలకు జీవనోపాధి గా ఉన్న తునికాకు సేకరణను నేటి వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని సాకులు చెబుతూ ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసి ఇతర పేద ప్రజల జీవనోపాధిని లేకుండా చేస్తున్నారని ప్రభుత్వాన్ని ఏద్దేవా చేశారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలోనే టెండర్ ప్రక్రియలను ప్రారంభించి ఫిబ్రవరిలో ప్రూవినింగ్ పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకునేవారు, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే టెండర్లను పూర్తి చేయ్యాలని, లేనియెడల ప్రభుత్వమే తునికాకు సేకరణను చేపట్టి ఆదివాసి ప్రాంతాల ప్రజలకు ఉపాధిని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.50 ఆకుల తునికాకు కట్టకు 6 రూపాయలు చెల్లించాలని. ఇతర పనులకు 30 శాతాన్ని అదనంగా పెంచాలని. తునికాకు సేకరణలో ప్రమాదవశాత్తు వలన మరణిస్తే 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని పాక్షికంగా దెబ్బలు తలిగితే 2లక్షలు చెల్లించాలని తునికాకు కార్మికులకు పెండింగ్ బోనస్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు మోకాళ్ళ మురళి కృష్ణ. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎం.యాకన్న ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి తోకల వెంకన్న. మండల కార్యవర్గ సభ్యులు గుండెబోయిన లింగమల్లు. నరాల ఐలయ్య. విరబోయిన ఐలయ్య. మింగు భగవాన్ ఎస్కే మహమ్మద్. తుడు వీరభద్రం.భీముడు. శ్రీను.వల్లాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# బియ్యాన్ని పక్కదారి పట్టిస్తుంది రేషన్ డీలర్లే.?



జయశంకర్ భూపాలపల్లి మార్చి 03(వుదయం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తుంది రేషన్ డీలర్లే అని సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆరోపిస్తూ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కాటారం డివిజన్లోని గ్రామాలలో రేషన్ డీలర్లు దళారులతో ములకత్తై నిరుపేదలకు అందాల్సిన బియ్యాన్ని వాళ్లే కొనుగోలు చేస్తూ నిరుపేదలను మోసం చేస్తున్నారు అని ఆరోపించారు డీలర్ల ఇష్టారాజ్యంగా నిరుపేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తు నిరుపేదలకు మాయమాటలు చెప్పి కొనుగోలు చేస్తున్నారు అని ఆరోపించారు అసలైన నిరుపేదలు రేషన్ బియ్యం అందక అల్లాడుతున్నారు అని ఇదేమిటి అని అడగిన నాధుడే కరువైనాడు అక్రమాలకు పాల్పడుతున్న డీలర్ల పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పై పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు అక్రమంగా సేకరించిన బియ్యం మహారాష్ట్రకు తరలిస్తున్నారని బియ్యం అక్రమ దందా మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆరోపించారు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రేషన్ బియ్యం నిరుపేదలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు అక్కల బాబు యాదవ్ యు వై ఎఫ్ వై రాష్ట్ర అధ్యక్షుడు రాజమణి సూడిద ముత్తయ్య పాల్గొన్నటూ ప్రకటనలో పేర్కొన్నారు.?

# వెంకటేశ్వర్లపల్లిలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



జయశంకర్ భూపాలపల్లి మార్చి 03(వుదయం ప్రతినిధి) భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన బండారి రవి యాదవ్(54) అప్పుల బాధతో పురుగుల మందు తాగి మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధితుడు రవి పురుగుల మందు తాగి చనిపోవడానికి గల కారణాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఎల్లవేళలా అండగా ఉంటానని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం చేశారు.

# కోటకొండ ను మండలంగా ప్రకటించాలి

**సిపిఐఎంఎల్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్**



నారాయణపేట టౌన్ మార్చి 03(వుదయం ప్రతినిధి)అన్ని అర్హతలు ఉన్న కోటకొండ ను మండలం గా ప్రకటించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి సోమవారం సిపిఐఎంఎల్ మాస్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కోటకొండ ను ముఖ్యమంత్రి నోటీ నుండి ప్రకటిస్తానని అనేక సందర్భాల్లో ఎమ్మెల్యే పర్నిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి అనేక సందర్భాల్లో మీడియా ముఖంగా బహిరంగంగానే ప్రకటించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాల్సి ఉండే అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశను నిరాశ చేశారన్నారు . ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, నారాయణపేట జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలోని పెద్ద గ్రామపంచాయతీ అయిన కోటకొండ ను మండల కేంద్రంగా వెంటనే ప్రకటించాలి అన్నారు. జిల్లా కలెక్టర్ గా మీరు చొరవ తీసుకొని కోటకొండ ను మండలం గా ప్రకటించాలని కోరుతూ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ఉద్యమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో నీలి దాము ,సలీం,మౌలాలి తో పాటు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అహంకారానికి ఆధార్ కార్డు, ఐడీ కార్డు కల్వకుంట్ల కుటుంబం

**కాంగ్రెస్ వాళ్ళం కట్టర్ హిందువులం బీజేపీ వాళ్లు ఎన్నికల హిందువులు**

**ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్**



హైదరాబాద్ మార్చి 3 అహంకారానికి ఆధార్ కార్డు, ఐడీ కార్డు కల్వకుంట్ల కుటుంబమనీ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ విమర్శించారు. సోమవారం గాంధీ భవన లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ కేటీఆర్ పెంపకం సరిగా లేదు కేటీఆర్ కి హరీష్ రావుతో ప్రమాదం పొంచి ఉందన్నారు. రేవంత్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకోంమేం తిట్టడం మొదలుపెడితే బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేరు పథకాలను ప్రారంభిస్తే కేటీఆర్, హరీష్ రావు చూసి ఓర్చుకోలేకపోతున్నారన్నారు. కేటీఆర్ ట్విట్టర్ వదిలి గ్రామాల్లోకి రావాలని, మతిలేని మంత్రులు గత ప్రభుత్వంలో పని చేశాడన్నారు. కాంగ్రెస్ అంటే కమిట్మెంట్, కమిట్మెంట్ అంటే కాంగ్రెస్ టిఆర్ఎస్ లాంటి వైరస్ ను రేవంత్ కూకటివేళ్లతో పెకిలించడమీ కాకుండా బీఆర్ఎస్ పార్టీని రేవంత్ పాతాళానికి తొక్కేసారన్నారు.

రాజాసింగ్ కి కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కౌంటర్

కాంగ్రెస్ వాళ్ళం కట్టర్ హిందువులం బీజేపీ వాళ్లు ఎన్నికల హిందువులు మాకు మా కుటుంబం హిందుత్వాన్ని నేర్పింది రాజాసింగ్ మాకు హిందుత్వాన్ని నేర్పాల్సిన అవసరం లేదు రాజసింగ్ ఎంతో మంది హిందువులను ఇబ్బంది పెట్టారు ఎన్నికల తర్వాత బీజేపీ నాయకులను హిందువులను టిష్యూ పేపర్ లాగా పడేస్తారన్నారు. హిందుత్వాన్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుతారు కొట్లాటలు పెట్టి ఓట్లు తెచ్చుకోవడం బీజేపీకి తెలుసు మేం ప్రతిరోజూ అమ్మవారికి, శ్రీ రాముడికి, శివుడికి పూజా చేసి బయటకి వస్తా మన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నారాయణపేట టౌన్ మార్చి 03(వుదయం ప్రతినిధి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం సోమవారం జరుపుకున్నారు.ఈ స్వయం పరిపాలన దినోత్సవం లో కలెక్టర్గా అక్షిత 10వతరగతి, అడిషనల్ కలెక్టర్ అఖిల్, జిల్లా విద్యాశాఖ అధికారి బాలకృష్ణ,శివాజీ,మండల విద్యాధికారి జగదీష్,ప్రధానోపాధ్యాయురాలుగా పల్లవి 65 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మణెమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా బోధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ, మధుసూదన, భాను ప్రకాష్, లక్ష్మణ్, శశిరేఖ, శ్రీదేవి, నిర్మల,నరసింహ, ప్రతాప్, నర్సిములు శిరీష,రఘురాం రెడ్డి, వెంకటేష్ తదితరులు ఈ పాల్గొన్నారు.